క్లుప్తంగా

ఇంటింటికీ 'అయోధ్య' అక్షతలు



బూరాడలో అక్షతలు పంచిపెడుతున్న స్వామీజీలు

రేగిడి: మండలంలోని బూరాడ, సంకిలి, చిన్నయ్యపేట గ్రామాల్లో ఇంటింటికీ అయోధ్య రామమందిరం నిర్మాణ అక్షతలు శుక్రవారం పంపిణీ చేశారు. శ్రీరాముడికి పూజలు చేసిన అక్షతలనే ఇంటింటికీ అందిస్తున్నామని విశ్వహిందూ పరిషత్, శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ స్వామీజీలు తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఆయోధ్యలో కొత్తగా నిర్మించిన రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎండల మల్లిఖార్జునస్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు శివస్వామి, సమరసత సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి అభివృద్ధికి సహకరించాలి



వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని సీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు ఆస్పత్రి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు, తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆస్పత్రి అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, అలాగే వైద్యసేవల కోసం వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి, వారికి కావాల్సిన వైద్యం నాణ్యంగా అందేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. సమావేశంలో వైద్యాధికారి జి.శశిభూషణరావు, రాజారమేష్, తూముల బంగారు రాణి తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహంలో ఆకస్మిక తనిఖీలు



రికార్డులు పరిశీలిస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో సత్యనారాయణ

రాజాం: స్థానిక పట్టణంలోని ఆదర్శనగర్‌లో ఉన్న డిగ్రీ కళాశాల సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహాన్ని బొబ్బిలి ఏఎస్‌డబ్ల్యూవో(అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్) డీవీ సత్యనారాయణ శుక్రవారం సందర్శించి, ఆకస్మిక తనిఖీలు చేశారు. తొలుత రికార్డులు పరిశీలించి, విద్యార్థినుల హాజరుపై ఆరాతీశారు. శతశాతం హాజరు ఉండేలా చూడాలన్నారు. వసతిగృహంలో విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగలక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన



ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాజాం సిటీ: స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్)ల వినియోగంపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. మున్సిపల్ కమిషనర్ ఎంవీ నాగరాజు సూచనల మేరకు ఈవీఎం ఆధారంగా ఓటు వేసే విధానాన్ని వీఆర్వో వెంకటరావు విద్యార్థులకు తెలిపారు. కొత్తగా ఓటుహక్కు నమోదు చేసుకున్న విద్యార్థులంతా సక్రమంగా ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని నిర్వాహకులు అన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వి.జగదీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా' జెర్సీల ఆవిష్కరణ

సంతకవిటి: స్థానిక ఎంపీపీ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా జెర్సీ(క్రీడాదుస్తులు)లను జెడ్పీ వైస్‌చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, ఎంపీపీ సిరిపురపు మంజు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ నెల 10వ తేదీ నుంచి జరిగే మండల స్థాయి పోటీల్లో ఏ జట్టు ఏ జట్టుతో తలపడనుందో లాటరీ తీశారు. కార్యక్రమంలో గోళ్లవలస సర్పంచ్ దాలినాయుడు, ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

రాజాం సిటీ: స్థానిక పాలకొండ రోడ్డులోని కేర్ హాస్పిటల్ జంక్షన్ వద్ద పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశామని రాజాం రూరల్ సీఐ ఎస్.శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ పోలీసుల సమాచారం మేరకు సంతకవిటి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక దాడులు చేసి, జూదరులను పట్టుకున్నామన్నారు. నిందితుల నుంచి రూ.65,410 నగదు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేశామన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం

- పింఛన్ల పంపిణీలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్



రేగిడి: అంబఖండిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ విక్రాంత్, పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేష్



రేగిడి: కార్యక్రమానికి హాజరైన పింఛన్ లబ్ధిదారులు

రేగిడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్నివర్గాల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ అన్నారు. మండలంలోని అంబఖండి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమానికి హాజరైన వారు లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. అనంతరం జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ నాలుగున్నరేళ్లలో ప్రతీ ప్రాంత అభివృద్ధికి, ప్రతీ వర్గంలోని ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఎన్నికలప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఇప్పుడు దశల వారీగా పింఛన్ల పెంపు చేపట్టి, రూ.3 వేలు పింఛన్ చేశారన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని నిరూపించారన్నారు. నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలు, కళాశాలలు, ఆస్పత్రుల రూపురేఖలు మార్చి, వాటిల్లో వసతులను మెరుగుపరిచారన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను గమనించాలని ప్రజలను కోరారు. ప్రజలకు చేస్తున్న మంచిని చూసి, ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగనన్న చేపట్టిన ప్రజాసంకల్పయాత్రలో తెలుసుకున్న ప్రజల కష్టాలను ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత తీర్చారన్నారు. నవరత్నాలు పథకాలతో పాటు సభలు, సమావేశాలు, సదస్సుల్లో ప్రజలకు ఇచ్చిన మరెన్నో హామీలను ఆయన నెరవేర్చి, ప్రజల మనసు గెలుచుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీదే విజయమని, మళ్లీ సీఎం జగనన్నే ముఖ్యమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ ఇదే సుపరిపాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీని అధికారంలోకి తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్, జెడ్పీ వైస్‌చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు, ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు వావిలపల్లి జగన్మోహనరావు, రాజాం టౌన్ అధ్యక్షుడు పాలవలస శ్రీనివాసరావు, ఎంపీటీసీ పుర్లి సత్యవతి, డీఆర్‌డీఏ ఏపీడీ సావిత్రి, ఎంపీడీవో జి.శ్యామలకుమారి, తహసీల్దార్ సుదర్శనరావు, సంకిలి పీఏసీఎస్ అధ్యక్షుడు లావేటి వేణుగోపాలనాయుడు, పోలేటి వెలమ రాష్ట్ర డైరెక్టర్ కింజరాపు సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



బొబ్బిలి: లబ్ధిదారుకు పింఛన్ నగదు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్లు మురళీకృష్ణారావు, మురళీకృష్ణ



తెర్లాం: మండల కేంద్రంలోని సచివాలయం -1లో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి



బాడంగి: ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే శంబంగి

88 మందికి కొత్తగా..

బాడంగి: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ భోగి గౌరి అధ్యక్షతన జరిగిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు చేతులమీదుగా కొత్తగా 88 మందికి మంజూరైన పింఛన్లను శుక్రవారం అందజేశారు. అనంతరం ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మంచిని ఎమ్మెల్యే వివరించారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఆయనతోనే అన్నివర్గాలకు అన్నివిధాలా మేలు అన్నారు. రానున్న ఎన్నికల్లోనూ తనను ఎమ్మెల్యేగా, ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, వైస్ ఎంపీపీ బొమ్మినాయుని రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: వైఎస్సార్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ శుక్రవారం పండగ వాతావరణంలో జరిగింది. ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, మండల జేసీఎస్ కన్వీనర్, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తెంటు సత్యంనాయుడు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు నర్సుపల్లి బాబ్జీరావుల చేతులమీదుగా లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు.

బొబ్బిలి: పట్టణ పరిధిలోని 19వ వార్డులో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, వైస్ చైర్మన్ చెలికాని మురళీకృష్ణల చేతులమీదుగా లబ్ధిదారులకు శుక్రవారం పింఛన్లు పంపిణీ చేశారు.

నేడు వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయం ప్రారంభం

రాజాం: పట్టణంలోని పాలకొండ రోడ్డులో వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని శనివారం ప్రారంభిస్తున్నామని పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. ఉదయం 9 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు తదితరులు హాజరుకానున్నారని, రాజాం పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, అభిమానులు హాజరుకావాలని ఆయన కోరారు.

సచివాలయ భవనం..

తెర్లాం: మండలంలోని విజయరాంపురంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో శంబంగి రామకృష్ణ, సర్పంచ్ బూరి మధుసూదనరావు ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, తెర్లాం ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మి, బొబ్బిలి ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు హాజరుకానున్నారని, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలంతా హాజరుకావాలని వారు కోరారు.

కొత్త పింఛన్ల పంపిణీ..

రాజాం: మండలంలోని గడిముడిదాం గ్రామంలో ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన పింఛన్లను శనివారం పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో బాసూరి శంకరరావు ఓ ప్రకటనలో శుక్రవారం వెల్లడించారు. జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, పార్టీ రాజాం నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ తలే రాజేష్ తదితరులు చేతులమీదుగా వీటి పంపిణీ చేస్తున్నామన్నారు. మండలానికి కొత్తగా 89 పింఛన్లు మంజూరయ్యాయన్నారు.

144 మద్యంసీసాల స్వాధీనం

రాజాం సిటీ: రెండు వేర్వేరు ప్రదేశాల్లో అక్రమంగా తరలిస్తున్న 144 మద్యంసీసాలను పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. మండల పరిధిలో వేర్వేరు చోట్ల అక్రమంగా తరలిస్తున్న 44 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ కె.రవికుమార్ తెలిపారు. మండలంలోని శ్యాంపురం గ్రామానికి వెళ్లే దారిలో చిన్నచెరువు గట్టు వద్ద ఓ వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 21 మద్యంసీసాలు, గడిముడిదాం వెళ్లే దారిలో మరో వ్యక్తి వద్ద నుంచి 23 మద్యంసీసాలు పట్టుకున్నామన్నారు. ఇరువురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని టీబీఆర్ థియేటర్ వద్ద ఉన్న వైన్ షాపు దగ్గర నుంచి ఓ వ్యక్తి రెండు సంచుల్లో బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న 100 మద్యంసీసాలను స్వాధీనం చేసుకున్నామని పోలీసులు శుక్రవారం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి, తారకరామా కాలనీకి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు.

సంతకవిటిలో మరో 7 బాటిళ్లు

సంతకవిటి: మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న 7 మద్యంబాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని, ఇదే ఘటనకు సంబంధించి, చిన్నయ్యపేటకు చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ ఎస్.దుర్గాప్రసాదరావు తెలిపారు.

మున్సిపాలిటీలో చెత్త సమస్య లేకుండా చర్యలు

- మున్సిపల్ ఆర్‌డీ నాగరాజు



పారిశుధ్య పనులపై ఆరాతీస్తున్న మున్సిపల్ ఆర్‌డీ నాగరాజు

రాజాం: మున్సిపాలిటీల్లో చెత్త సమస్య లేకుండా అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ శాఖ ఆర్‌డీ ఇ.నాగరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలో కాంట్రాక్ట్ మున్సిపల్ కార్మికుల సమ్మెపై ఆరాతీసిన అనంతరం వార్డుల్లో పారిశుధ్య పనుల నిర్వహణను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఎంవీ నాగరాజుతో మాట్లాడి, రెగ్యులర్ పారిశుధ్య కార్మికులతో పాటు రోజువారీ వేతనానికి వచ్చే కార్మికులతోనూ పారిశుధ్య చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులకు వార్డుల వారీగా పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలన్నారు. ప్రతీ వీధిలో వెదురు చెత్తబుట్టలు, గోనెసంచులు వంటివి ఏర్పాటు చేసి, చెత్తను పట్టణ వాసులు బయట పారవేయకుండా చూడాలన్నారు. ప్రజలు కూడా పారిశుధ్య కార్మికుల సమ్మెను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. చెత్తను, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు.

క్రీడాకారులకు 'ఆడుదాం ఆంధ్రా' జెర్సీలు



బొబ్బిలి: క్రీడాదుస్తులు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నేత వేణుగోపాలనాయుడు

తెర్లాం: ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో భాగంగా సచివాలయ స్థాయి నుంచి మండల స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు స్థానిక గ్రామసచివాలయం-1, 2లలో జెర్సీలను(క్రీడాదుస్తులు) శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సూరిబాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: మండలంలోని పక్కి గ్రామంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను వైఎస్సార్ సీపీ సీనియర్ నేత శంబంగి వేణుగోపాలనాయుడు శుక్రవారం ప్రారంభించారు. క్రికెట్, వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీలు నిర్వహిస్తుండగా, క్రీడాకారులకు సంబంధించిన క్రీడాదుస్తులు(జెర్సీలు)ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీడీ ఎన్.వెంకటనాయుడు, కార్యదర్శి పక్కి మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లస్థలాల పంపిణీ చరిత్రాత్మకం

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: పేదలకు ప్రభుత్వం ఇళ్లస్థలాలు పంపిణీ చేయడమనేది చరిత్రాత్మకమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తారాపురం గ్రామస్తులకు ఎమ్మెల్యే చేతులమీదుగా శుక్రవారం ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అద్దె ఇంటిని వీడి, కొన్ని నెలల్లో సొంతింటిలోకి అడుగుపెడుతున్నామన్న ఆనందం చాలామంది లబ్ధిదారుల్లో కనిపిస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ పార్టీ కూడా పేదలకు శాశ్వత గృహవసతి కల్పించలేదన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పేదలకు ఇళ్లు ఇస్తుంటే టీడీపీ అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని, అయినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు న్యాయం చేసేందుకు పోరాడుతున్నారన్నారు. అర్హులందరికీ సచివాలయాల ద్వారా 90 రోజుల్లో పట్టాలు మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమలంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, తహసీల్దార్ ఎ.సులోచనరాణి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ డబ్ల్యూఎస్ రాయులు, మండల జేసీఎస్ కకన్వీనర్ చింతల సింహాలచంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు



బాడంగి: ముగడలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో ఎమ్మెల్యే శంబంగి తదితరులు



రామభద్రపురం: సుగర్ టెస్ట్ చేయించుకుంటున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

రామభద్రపురం: ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపడుతున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక సచివాలయం-1లో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన వైద్యశిబిరంలోనే సుగర్ టెస్ట్ చేసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని, రూపాయి ఖర్చు లేకుండా నాణ్యమైన వైద్యసేవలు అందిస్తోందన్నారు. ప్రత్యేక వైద్యశిబిరాల ద్వారా వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యపరీక్షలు చేసేందుకు స్పెషలిస్ట్ వైద్యులను అందుబాటులో ఉంచారన్నారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భద్రత కల్పించాలనే గొప్ప ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి, ఎంపీడీవో రమామణి, తహసీల్దార్ సులోచనరాణి, వైద్యాధికారి దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాడంగి: మండలంలోని ముగడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వాడాడ పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు హాజరై, రోగులకు శిబిరంలో అందిస్తున్న వైద్యసేవలను పరిశీలించారు. ప్రతీ రోగికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ భోగి గౌరి, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, సచివాలయ కన్వీనర్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు యామల శివప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రేగిడి: మండలంలోని చాటాయివలస గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం శుక్రవారం నిర్వహించారు. డాక్టర్ కళ్యాణబాబుతో పాటు రేగిడి పీహెచ్‌సీ వైద్యాధికారులు సోహినీరాఘవ్, అసిరినాయుడు కలిసి, రోగులకు ఆరోగ్య తనిఖీలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం గోవిందరావు, ఎంపీటీసీ సభ్యుడు పాగిరి అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి వి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: మండలంలోని అంతకాపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు, జెడ్పీటీసీ బండి నర్సింహులు మాట్లాడుతూ గ్రామ స్థాయిలోనే నాణ్యమైన వైద్యసేవలు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందుతున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.చిన్నారావు, ఎంపీడీవో బాసూరి శంకరరావు, ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంతకవిటి: మండలంలోని హొంజరాం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్మోహనరావు శిబిరానికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యసేవలు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.



రేగిడి: రోగులకు మందుల కిట్లు అందిస్తున్న సర్పంచ్ గోవిందరావు



రాజాం సిటీ: అంతకాపల్లిలో రోగులకు మందుల కిట్లు అందిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సంతకవిటి: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ జగన్మోహనరావు

పార్టీ నిర్ణయాలే శిరోధార్యం



అంబఖండిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేష్‌ను పరిచయం చేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

రేగిడి: వైఎస్సార్ సీపీ అధిష్టానం తీసుకున్న నిర్ణయాలే శిరోధార్యంగా పార్టీ శ్రేణులు భావించాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అంబఖండి గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో పార్టీ మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన డాక్టర్ తలే రాజేష్‌ను జెడ్పీ చైర్మన్ పరిచయం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజలు, పార్టీ కార్యకర్తల భవిష్యత్ కోసమేనని, ఇన్నాళ్లు వైద్యుడిగా సేవలందించి మంచి పేరు తెచ్చుకున్న రాజేష్‌ను మనమంతా ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజేష్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంటే తనకు ఎంతో ఇష్టమని, తన యుక్తవయసు నుంచే జగన్‌మోహన్ రెడ్డికి అభిమానిగా మారానని అన్నారు. పార్టీ నిర్ణయాలకు తాను శిరసావహిస్తానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జెడ్పీ వైస్ చైర్మన్ సిరిపురపు జగన్‌మోహనరావు, ఎంపీపీ దార అప్పలనరసమ్మ, వైస్ ఎంపీపీ టంకాల అచ్చెన్నాయుడు, పార్టీ రాజాం, రేగిడి మండలాల అధ్యక్షులు పాలవలస శ్రీనివాసరావు, వావిలపల్లి జగన్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



సంతకవిటి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని, కేసు నమోదు చేశామని ఎస్‌ఈబీ ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. సంతకవిటి–హొంజరాం ప్రధాన రోడ్డులో జి.కె.ఫిల్లింగ్ స్టేషన్ వద్ద ఈ ట్రాక్టర్‌ను శుక్రవారం పట్టుకున్నామని ఏఎస్‌ఐ ఎం.వాసుదేవరావు తెలిపారు.

ఎంఈవో సందర్శన

వంగర: మండలంలోని రుషింగి పాఠశాలను ఎంఈవో వై.దుర్గారావు శుక్రవారం సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు నాణ్యమైన భోజనం, విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.